# నినాదం
తెలంగాణ ప్రాంతీయం — నిఖార్సైన జర్నలిజం

మంగళవారం
3 మార్చి 2026


# సప్తవర్ణాలు విరాజిల్లే రంగుల శోభిత

## వసంత శోభతో ఫరిడవిల్లే రంగుల హోలీ

## కెవ్వు కేకలతో విరాజిల్లే ఆనందాల రంగుల కేలి

**చెడుపై మంచి సాధించిన విజయమే హోలీ, ఆ పేరు వింటేనే రంగుల ప్రపంచం కళ్ళముందు కదలాడుతుంటుంది. వసంత శోభితతో ప్రకృతి పులకించే వేళ, చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా దేశమంతా రంగుల హోలీలో మునిగితేలుతుంది. కెవ్వు కేకలతో చిన్న పెద్ద బేధం లేకుండా కులమతాలకు అతీతంగా రంగులు చల్లుకొని కేరింతలు కొట్టే పండగే రంగుల శోభిత హోలీ.**

**మణుగూరు మార్చి 2 (నినాదం):**

హోలీ చరిత్ర చూస్తే కేవలం రంగులు చల్లుకునే పండగ మాత్రమే కాదు. ఇది అనేక భావాలను అంతరార్థాలను కలిగి ఉండి వసంత రుతువుకు ఆహ్వానం పలుకుతుంది. ప్రకృతి కొత్త సిగ్గులతో పచ్చదనంతో నిండి కలగా కనిపిస్తుంది. హోలీ పండుగ నూతన జీవితానికి పునర్జన్మకు ఆనందానికి చిహ్నంగా నిలిచేదే రంగుల హోలీ. హోలీ పండగ అద్భుతమైన పురాణ కథ ఉంది. హిరణ్యకస్యుడు అనే రాక్షస రాజు ఉండేవాడు. అతడు తన కుమారుడైన ప్రహ్లాదుని విష్ణు నీపూజించకుండా అడుకోవాలని చూశాడు. హిరణ్యకశ్పుని చెల్లెలు హోళిక కు అగ్ని కూడా ఏమీ చేయలేనిది విష్ణు ఇచ్చిన వరం ఉంది. హిరణ్య కస్యుడు తన కుమారుడైన ప్రహ్లాదుని చంపటానికి పథకం రచించి, తను సోదరి హోళిక సహాయం కోరాడు.







హోళకు అగ్నిలో కాలిపోని వరం ఉంది. ఆమె ప్రహ్లాదుడిని తన ఒడిలో కూర్చోబెట్టుకుని మంటల్లో దూకింది. ప్రహ్లాదుని నిరంతరం హరినామ స్మరణ వల్ల మాయ వస్త్రం ప్రహ్లాదుడికి కప్పి రక్షించగా,హోళిక మాత్రం మంటల్లో దగ్ధమైపోయింది. ఇదే చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా హోలీ కి ముందుగా రాత్రి హోళికా రాక్షస దహనం నిర్వహిస్తారు. ఈ పండుగను రెండు భాగాలుగా జరుపుకుంటారు. పాల్గొన శుద్ధ చతుర్దశి నాడు ముక్కంటి తన కంటి మంటతో కాముడిని కాల్చివేశాడని, దేవతల ప్రార్ధనలు మన్నించి పాల్గొన్న మాసన్న హోలీ జరుపుకుంటారు. అందుకే పండగ ప్రకృతి రంగులు పూలతో కలకలలాడే వసంత రుతువు. ప్రారంభానికి సంకేతంగా హోలీ పండుగను ప్రజలు భావిస్తారు. రంగుల హోలీని వర్గాలకు వర్ణ విభేదాలకు అతీతంగా కులమతాలకు అతీతంగా అన్ని సామాజిక వర్గాలు ఈ రంగుల హోలీనే జరుపుకోవడం ఆనవాయితీగా మారింది. హోల్ అంటే అందరూ కలిసిన జన సమూహమే హోల్ హోలీగా మారింది. మన భారతీయ సంస్కృతిలో హోలీ పండుగకు ప్రత్యేక గుర్తింపు ఉండటం విశేషం. స్త్రీలు పురుషులు పిల్లలు వృద్ధులు సైతం హోలీ జరుపుకోవడం ఆనవాయితీగా మిగిలి ఉంది.



## హిందూ పండగలలో అత్యంత విశిష్టమైన పండగ హోలీ

**పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కామ దహన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ**

**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 2 (నినాదం )**

హిందూ పండగలు ఎన్ని ఉన్నప్పటికీ దేని విశిష్టత దానికే ఉంటుందని అందులో ముఖ్యంగా హోలీ పండగ కు ప్రత్యేక స్థానం ఉందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. ఆదివారం రాత్రి నిజామాబాద్ పట్టణ ఆర్యవైశ్య సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కామ దహన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కామదేవునికి ప్రత్యేక పూజలు నిర్వహించి నగర ప్రజలు సుఖ సంతోషాలతో, సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని ఆయన కోరారు. మంగళవారం రోజున చంద్ర గ్రహణం ఉండటం వల్ల కామ దహన కార్యక్రమాన్ని ప్రజలు సోమవారం రోజునే నిర్వహించుకుంటున్నారని కానీ పట్టణ ఆర్యవైశ్య సంఘం వారు ఒక రోజు ముందుగానే నిర్వహిస్తారని ఆయన తెలిపారు. హోలీ పండగకు ప్రత్యేక స్థానం ఉందని, చిన్న పెద్ద అనే తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరు కలిసిమెలిసి ఐక్యంగా ఈ పండగను ఘనంగా జరుపుకుంటారని పేర్కొన్నారు. ముఖ్యంగా చిన్నారులకు హోలీ పండగ అంటే ఎంతో ఇష్టమని ఆయనన్నారు. రంగులు ఆడేటప్పుడు చిన్నారులు జాగ్రత్త వహించాలని వారి తల్లిదండ్రులు దగ్గరుండి పిల్లలను గమనించాలని కోరారు. ఈ హోలీ పండగను ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఆనందోత్సవాల మధ్య జరుపుకుంటారని ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా నిజామాబాద్ పట్టణ ఆర్యవైశ్య సంఘం వారు ప్రతీ సంవత్సరం కామ దహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తూ ఉంటారని ఇందులో తాను కూడా హాజరవుతానని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇందూరు ప్రజలకు హోలీ పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజి మున్సిపల్ చైర్ పర్సన్ ముక్కా దేవేందర్ గుప్తా, పాల్దే లక్ష్మీకాంతం, ఆర్య వైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు ధన్ పాల్ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఇల్లెందుల ప్రభాకర్, కమిటీ సభ్యులు, మహిళా సంఘం కమిటీ సభ్యులు, వివిధ అనుబంధ సంస్థల, గల్లీ సంఘాల అధ్యక, కార్యదర్శులు, పట్టణ ఆర్యవైశ్య సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

## రాష్ట్ర ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు: మంత్రి కోమటిరెడ్డి

**రంగుల పండుగ హోలీ ప్రజలందరి జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలని కాంక్షించిన మంత్రి**



**నల్లగొండ ప్రతినిధి మార్చి 2 (నినాదం):**

రాష్ట్ర రోడ్లుభవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. రంగుల పండుగ హోలీ ప్రజలందరి జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ఈ పండుగ మన సమాజంలో సోదరభావాన్ని,ప్రేమాభిమానాలను పెంపొందించాలని ఆయన కోరారు. అందరూ కలిసి జరుపుకునే ఈ రంగుల పండుగ మన సంస్కృతికి, ఐక్యతకు నిదర్శనమని, రసాయన రంగులకు దూరంగా ఉండి, ప్రకృతి సిద్ధమైన రంగులతో పర్యావరణానికి హాని కలగకుండా పండుగను జరుపుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే ఈ హోలీ, ప్రతి ఇంటిలో సుఖసంతోషాలను, సిరిసంపదలను నింపాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రజలందరూ సురక్షితంగా, ఉత్సాహంగా ఈ పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు.





## ప్రజావాణికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**

**గద్వాల ప్రతినిధి మార్చి 2 ( నినాదం)**

ప్రజావాణి కార్యక్రమానికి ప్రతి అధికారి ప్రాధాన్యతనిస్తూ తమ శాఖల పరిధిలో వచ్చిన ఫిర్యాదులను నిర్దేశిత సమయంలోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 71 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావులకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ప్రజావాణి అనంతరం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులతో మాట్లాడుతూ ప్రతి సోమవారం ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు ప్రజావాణి నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఫిర్యాదుదారుల నుంచి వచ్చిన ప్రతి దరఖాస్తును ఆన్ లైన్ లో నమోదు చేసి వారంలోగా పరిష్కరించాలన్నారు. పరిష్కారం కాని దరఖాస్తులకు తగిన కారణాలు పేర్కొంటూ నిబంధనల ప్రకారం తిరస్కరించాలన్నారు. ప్రజావాణికి వచ్చే ఫిర్యాదుదారులకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలని అధికారులకు సూచించారు. వికలాంగులు వయోవృద్ధులకు వీల్ చైర్స్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రజావాణిలో తమ అర్జీలను ఇచ్చేందుకు వచ్చే ప్రతి ఒక్కరికి వరుస క్రమంలో టోకెన్లు జారీ చేయనున్నట్లు చెప్పారు. ప్రజావాణిలో తమ ఫిర్యాదులను తెలియజేసే ఆయా మండలాల ప్రజలకు జవాబుదారీగా ఉండేందుకు సంబంధిత ఎమ్మార్వోలు, ఎంపీడీవోలను కూడా భాగస్వాములను చేస్తూ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి అప్పటికప్పుడు ఆయా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ఎక్కువగా దరఖాస్తులు వస్తున్నందున ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రజావాణికి వచ్చే చాలామంది ప్రజలు తమ సమస్యలను ఎవరికి చెప్పాలో తెలియక అయోమయంలో ఉంటున్నారని, వారికి సహకారం అందించేందుకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి ఒక అధికారిని నియమించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఆహార నాణ్యత మెరుగుదలకు ప్రత్యేక దృష్టి పెట్టాలి





**జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్**

**కామారెడ్డి, మార్చి 2 (నినాదం బ్యూరో)**

జిల్లాలో ఆహార నాణ్యత మెరుగుదలకు ప్రత్యేక దృష్టి సారించాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్లో జిల్లా స్థాయి ఫుడ్ సేఫ్టీ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. జిల్లాలో ఆహార భద్రత విద్యాసంస్థలలో నాణ్యమైన భోజన సరఫరా అంశాల పై జిల్లా స్థాయి సలహా కమిటీ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ)ఫుడ్ సేఫ్టీ నాణ్యత యాక్ట్ 2006 కింద న్యాయనిర్ణేత అధికారిగా చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఏర్పాటు చేసిన వివిధ కమిటీలకు అధిపతిగా వ్యవహరించి, జిల్లా స్థాయిలో ఆహార భద్రతా అధికారుల పనితీరును పర్యవేక్షించాలని ఆదేశించారు. జిల్లాలో ఆహార నాణ్యత మెరుగుదలకు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి ప్రభుత్వ నివాస విద్యాసంస్థలలో విద్యార్థుల ఆరోగ్యాన్ని క్రమం తప్పకుండా పర్యవేక్షించి, ప్రతి నెల ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలన్నారు.అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు మందుల నిల్వలు, వైద్య సదుపాయాలను సిద్ధంగా ఉంచాలని, కౌమారదశ బాలికలకు ఐరన్ అధికంగా ఉండే మాత్రలు వాడి రక్తహీనతను తగ్గించాలన్నారు. ఫుడ్ పాయిజనింగ్ ఘటనల సమయంలో ఆహార భద్రతా విభాగంతో సమన్వయం చేసుకోవాలన్నసారు. జిల్లా విద్యాశాఖ అధికారి పాఠశాలల్లో నాణ్యమైన ఆహారం అందించబడుతున్నదీ క్రమం తప్పకుండా తనిఖీ చేయాలన్నారు. ప్రతి పాఠశాలలో ఆహార భద్రతా కమిటీలు ఏర్పాటు చేయాలి. విద్యార్థులకు వడించే ముందు ఆహారాన్ని కమిటీ సభ్యులు రుచి చూసే విధానం అమలు చేయాలన్నారు. సురక్షిత తాగునీటి సరఫరా , ఆర్ ఓ ప్లాంట్లు, నీటి ట్యాంకుల శుభ్రతను పర్యవేక్షించాలి. వంటగదుల్లో పరిశుభ్రత పాటిస్తూ వంటవారు చేతి తొడుగులు, టోపీలు ధరించేలా చూడాలన్నారు. పరిశుభ్రమైన వాతావరణంలో ఆహారాన్ని తయారు చేసి వడ్డించేలా చర్యలు తీసుకోవాలని, వంటచేసేవారికి , ఆహార నిర్వాహకులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలనంబరు. జిల్లా సంక్షేమ అధికారి గిరిజన విద్యార్థులు, పిల్లల ఆరోగ్యాన్ని పర్యవేక్షించాలి. ఆరోగ్య శిబిరాల నిర్వహణలో వైద్య శాఖతో సమన్వయం చేసుకోవాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పారిశుధ్యం పై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. కౌమార బాలికల లో రక్తహీనత తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలి. అన్ని అంగన్‌వాడీ కేంద్రాలను FSSAI కింద ఉచితంగా నమోదు చేయించాలి. ఆహార నిర్వాహకులందరిలో అవగాహన పెంపొందించాలి. జిల్లా పంచాయతీ రాజ్ అధికారి గ్రామపంచాయతీ స్థాయిలోని అన్ని ఆహార వ్యాపార నిర్వాహకులను FSSAI కింద నమోదు చేయించాలని సూచించాలన్నారు. మండల స్థాయిలో లైసెన్స్ మేళాలు/రిజిస్ట్రేషన్ శిబిరాల సమయంలో ఆహార భద్రతా శాఖతో సమన్వయం చేసుకోవాలి. ఫుడ్ పాయిజనింగ్ ఘటనల సమయంలో తక్షణ సమన్వయం చేయాలి. ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని విద్యాసంస్థలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఆహార వ్యాపార నిర్వాహకులు ఆహార భద్రత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రత పరిరక్షణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్, జిల్లా ఆహార భద్రత అధికారి శిరీష, జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి రవీందర్, జిల్లా విద్యశాఖ అధికారి రాజు, జిల్లా సంక్షేమ అధికారి ప్రమీల, ఫుడ్ సేఫ్టీ అధికారి విక్రమ్ , తదితరులు పాల్గొన్నారు .

## విద్యార్థుల కోసం మంచినీటి ట్యాంకులు వితరణ

**గద్వాల ప్రతినిధి మార్చి 2( నినాదం)**



జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండలం శాంతినగర్లోని మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మంచి నీటి సమస్య తీర్చాలని పాఠశాల సిబ్బంది జిల్లేడుదిన్నె గ్రామస్తులైన గార్లపాటి తిమ్మారెడ్డి దంపతుల దృష్టికి తీసుకువెళ్లగా దీనికి వారు వెంటనే స్పందించి సోమవారం విద్యార్థుల కోసం రెండు మంచినీటి ట్యాంకులు వితరణ చేశారు. ఈ సందర్భంగా తిమ్మారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలకు నా వంతు బాధ్యతగా నేను చిన్న సహాయం అందించానని అన్నారు. మరి కొంతమంది దాతలు ముందుకు వచ్చి చేయూత అందించాలని, వాటిని బలోపేతం చేసేందుకు అందరూ కృషి చేయాలనిఅన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయురాలు విద్యార్థుల కోసం చేయూతను అందించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గాయత్రి, శ్రీనివాసులు , కే..వెంకటేష్, మరియు పాఠశాల సిబ్బంది వెంకట నరసమ్మ,..విజయ లక్షి పాల్గొన్నారు.

## సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**బి-కేటగిరి వేతనాలు అమలు చేయాలి: ఏఐటీయూసీ హెచ్చరిక**



**కొత్తగూడెం, మార్చి 2 (నినాదం)**

సింగరేణిలో పనిచేస్తున్న ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కే.డబ్ల్యూ. కృష్ణాఫర్ డిమాండ్ చేశారు. సోమవారం కార్పొరేట్ పరిధిలోని సెక్యూరిటీ గార్డుల జనరల్ బాడీ సమావేశాన్ని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ, కొత్తగూడెం మున్సిపాలిటీ కార్పొరేషన్‌గా అప్‌గ్రేడ్ అయిన నేపథ్యంలో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులకు బి–కేటగిరి వేతనాలు రోజుకు రూ.893 చొప్పున వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఈ విషయమై సింగరేణి ఉన్నతాధికారులకు, కార్మికశాఖ అధికారులకు పలుమార్లు విన్నవించినట్లు తెలిపారు. బి–కేటగిరి వేతనాల అమలుకు యాజమాన్యం ఆలస్యం చేయడం సరికాదని, వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. అదేవిధంగా ప్రతి నెల 7వ తేదీలోపు వేతనాలు చెల్లించే విధంగా కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ గార్డులకు విధి నిర్వహణకు అవసరమైన యూనిఫామ్‌లు, షూస్, టార్చ్‌లు తదితర పరికరాలను కాంట్రాక్టర్ సరఫరా చేయాలని, ఈ విషయంలో ఎస్ & పీసీ అధికారులు జోక్యం చేసుకోవాలని కోరారు. ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులకు ఈఎస్ఐ సౌకర్యం పూర్తి స్థాయిలో అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కూడా విజ్ఞప్తి చేశారు. గార్డుల హక్కులు పరిరక్షించడంలో యాజమాన్యం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకులతో పాటు ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## స్పందించని అధికారులపై చర్యలు తీసుకోవాలి

**బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు మద్దెల బండ సాయిబాబు**

**నాగర్ కర్నూల్ మార్చి 2 (నినాదం)**

విద్యా వ్యవస్థల పై అధికారులు స్పందించడం లేదని బిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మద్దెల బండ సాయిబాబా ప్రజావాణిలో అదనపు కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. విద్యా సంవత్సరం ప్రారంభంలో ఓ ప్రైవేటు పాఠశాలపై నాగర్ కర్నూల్ ఎంఈఓ డిఈఓ కు ఫిర్యాదు చేసిన నేటికీ ఎలాంటి స్పందన లేదని జిల్లా కేంద్రంలో ఒక ప్రైవేట్ పాఠశాలను కూడా తనిఖీ చేసిన దాఖలాలు లేవని. జిల్లాలోని విద్యాశాఖ అధికారుల పై చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ వసతి గృహాలలో అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉన్నారని కొందరు విద్యార్థులకు అందుబాటులో ఉండడం లేదని రాత్రి వేళలో వాచ్మెన్లు విధులలో ఉండకపోవడంతో విద్యార్థులు అర్ధరాత్రి



వేళలో బయట వెళుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ కొన్నిచోట్ల ఆహార పట్టికలు లేవని ఉన్నచోట అవి అమలు చేయడం లేదని ఈ సమస్యలన్నిటిపై స్పందించి ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు కురుమూర్తి రమేష్ బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీస్ యువతులకు ప్రత్యేక టైలరింగ్ ఉచిత శిక్షణ

**జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నుషిత**

**గద్వాల ప్రతినిధి మార్చి 2 ( నినాదం)**

తెలంగాణ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా మైనారిటీస్ యువతులకు ఉపాధి అవకాశాలను మెరుగుపరచేందుకు ప్రత్యేక టైలరింగ్ ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ అధికారి నుషిత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గద్వాల నందు మైనారిటీస్ యువతులకు(ముస్లింలు, సిక్కులు, జైనులు, పార్శీలు మరియు బుద్ధులు) మూడు నెలలపాటు టైలరింగ్ నందు ఉచిత శిక్షణ అందించబడుతుంది. వయస్సు 18 నుండి 35 సంవత్సరాల మధ్య ఉండి,తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాలలో రూ. 1.50/– లక్షలు, పట్టణ ప్రాంతాలలో రూ. 2.00/– లక్షల లోపు ఉన్నవారు అర్హులు. దరఖాస్తుదారులు తమ దరఖాస్తులను ఈ నెల 10వ తేదీ లోపు జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ కార్యాలయం, రూమ్ నెం. F–8 లో సమర్పించగలరు. అర్హులైన మైనారిటీ యువతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె ప్రకటన ద్వారా కోరారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
మంగళవారం, తెలంగాణ
03 మార్చి 2026


# ఉపాధిహామీలో ఫోటో యాప్ రద్దు చేయాలి

**ఏజెన్సీలో సిగ్నల్ సమస్యలు..**

**నష్టపోతున్న ఉపాధిహామీ కూలీలు..**

**ఉపాధి హామీ కార్యాలయం ముందు కూలీల ధర్నా..**



**గుండాల, మార్చి 2 (నినాదం):** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనిచేసే కూలీలకు నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టమ్ ఎన్ ఎం ఎం యస్ యాప్ ద్వారా హాజరును తప్పనిసరి చేసింది. ఈ విధానం వల్ల కూలీలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నమనీ ఉపాధి హామీ కూలీలు అన్నారు. రెండు పూటలా ఫోటోలతో ఉపాధి హామీ కూలీలు ఇబ్బంది పడుతున్నామని,ఏజెన్సీ లో సిగ్నల్ లేక ఫోటోలు అప్లోడ్ కావడం లేదని ఉపాధి హామీ కూలీలు అన్నారు. దీని ద్వారా ఇబ్బందులు పడుతున్నామని సోమవారం గుండాల లో ఉపాధి హామీ కార్యాలయం ముందు కూలీలు ధర్నా చేశారు.పని ప్రారంభించినప్పుడు ఒకసారి, పని ముగిసిన తర్వాత సుమారు 4 గంటల విరామం తర్వాత రెండోసారి ఫోటోలను అప్‌లోడ్ చేయడం తప్పనిసరి అని కేంద్రం నిబంధనలు పెట్టింది. ఏజెన్సీ లో సరిగ్గా సిగ్నల్ లేక ఉపాధి హామీ సిబ్బంది కూలీలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ఒకవేళ కేవలం ఒక పూట మాత్రమే ఫోటో అప్‌లోడ్ అయితే ఆ రోజుకు సంబంధించి 50% వేతనం మాత్రమే అందుతుంది. అస్సలు ఫొటో అప్‌లోడ్ కాకపోతే ఆ రోజుకు వేతనం చెల్లించరు.ఏజెన్సీ గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్నెట్ సిగ్నల్ సరిగ్గా లేకపోవడం, సర్వర్లు మొరాయించడం వల్ల ఫొటోలు సకాలంలో అప్‌లోడ్ కాక కూలీలు నష్టపోతున్నారు.క్షేత్రస్థాయిలో పనిచేసే మేట్లు స్మార్ట్‌ఫోన్ల వాడకంపై అవగాహన లేకపోవడం మరియు అదనపు పనిభారం వల్ల కూడా సమస్యలు తలెత్తుతున్నాయి.కూలీల హాజరును పారదర్శకంగా ఉంచేందుకు ప్రభుత్వం ఈ డిజిటల్ విధానాన్ని తెచ్చినప్పటికీ, మౌలిక సదుపాయాల లోపం వల్ల పేద కూలీలు తమ కష్టార్జితాన్ని కోల్పోతున్నారని ఉపాధి హామీ కూలీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు .కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో తీసుకొచ్చిన మార్పులు మరియు కొత్త చట్టంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ఎన్ ఎం ఎం యస్ యాప్ ద్వారా రోజుకు రెండుసార్లు ఫోటోలు అప్‌లోడ్ చేయాలనే నిబంధన వల్ల కూలీలు ఇబ్బందులు పడుతున్నారు.కేంద్రప్రభుత్వం తెచ్చిన కొత్త నిబంధనలు ఉపాధి హామీ పథకం కూ ఉరి వేస్తున్నాయని ఉపాధి హామీ కూలీలు ఆందోళన వ్యక్తం చేస్తూ ధర్నా చేశారు.

## నాగరాజు పల్లి ప్రాథమిక పాఠశాలలో

# ముందస్తు హోళీ వేడుకలు

**సహజ రంగులతో సందడి..**

**పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన**



**నల్లబెల్లి, మార్చి 2 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం నాగరాజుపల్లి గ్రామ పరిధిలోని పంతులుపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు ముందస్తుగా హోళీ వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణం చిన్నారుల నవ్వులు, రంగుల హర్షధ్వానాలతో పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు హోళీ పండుగ యొక్క చారిత్రక, సాంస్కృతిక ప్రాధాన్యతను వివరించారు. చెడుపై మంచి విజయం సాధించినదానికి ప్రతీకగా హోళీ పండుగను జరుపుకుంటామని, పరస్పర ప్రేమాభిమానాలు పెంపొందించుకునే సందర్భంగా భావించాలని తెలిపారు. ముఖ్యంగా రసాయనిక రంగుల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలను వివరించి, చర్మం మరియు కళ్లకు హాని కలగకుండా సహజ సిద్ధమైన రంగులు మాత్రమే వినియోగించాలనిసూచించారు.పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ, ప్రకృతిని కాపాడే విధంగా పండుగలను జరుపుకోవాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. పూలతో, పసుపు, కుంకుమ వంటి సహజ పదార్థాలతో తయారుచేసిన రంగులను ఉపయోగిస్తూ విద్యార్థులు పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. హోళీ రంగులవలె సమాజంలో అందరూ సుఖసంతోషాలతో, ఐకమత్యంతో, పరస్పర గౌరవంతో జీవించాలని కోరుకుంటూ విద్యార్థులు సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొని విద్యార్థుల ఉత్సాహాన్ని అభినందించారు.

# విద్యార్థినిని అభినందించిన ఉపాధ్యాయులు



**కమలాపూర్, మార్చి 2 (నినాదం):** మండలంలోని ఉప్పల్ జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాల విద్యార్థిని ఎం డి రుహీ ముస్కాన్ ఎన్ ఎం ఎం ఎస్ 2025 జాతీయ స్థాయిలో జరిగిన పరీక్షలో ఉత్తీర్ణత సాధించారు.ఈ పరీక్షలో ఉత్తీర్ణత సాధించడంతో ప్రతి సంవత్సరం రూ 12 వేల 500 చొప్పున నాలుగు సంవత్సరాల పాటు విద్యాభ్యాసంలో పారితోషికం అందనున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం నిర్మల తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి రూహి ముస్కాన్ ను సోమవారం ఉపాధ్యాయులు అభినందించారు.కఠినమైన జాతీయ స్థాయి ప్రతిభా పరీక్షలో అత్యధిక మార్కులు సాధించి ఆర్థిక ప్రయోజనంతో భవిష్యత్తులో ఉన్నత స్థాయి లక్ష్యాలను సాధించాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేందర్, రఘుపతి, సదాశివరెడ్డి, మాధవి, ప్రకాష్ బాబు, ఉమారాణి, మహేందర్, కళావతి, తదితరులు,పాల్గొన్నారు.

# కాళేశ్వర ఆలయంలో 16 రోజుల పండుగ





**మహాదేవపూర్, మార్చి 2, (నినాదం):** పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయంలో 16 రోజుల పండుగ ఘనంగా నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినాన శ్రీ ముక్తేశ్వర శుభానంద్ దేవి కళ్యాణ మహోత్సవం జరిగి 16 రోజులు కావడంతో ఆలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం 10:30 నిమిషాలకు దేవాలయ ఉప ప్రధాన అర్చకులు వేద పండితులు అర్చక స్వాములచే ఉత్సవమూర్తులకు కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న సమారాధన చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి, అలా అర్చకులు ,సిబ్బంది, భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నల్లబెల్లిలో కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయంలో ఆకస్మిక తనిఖీ





**• బోర్డు పరీక్షల దృష్ట్యా ప్రత్యేక యాక్షన్ ప్లాన్ అమలు చేయాలని ఆదేశాలు**

**నల్లబెల్లి, మార్చి 2 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం (కె.జి.బి.వి) కళాశాలను జిల్లా ప్యానెల్ ఇన్‌స్పెక్షన్ బృందం సోమవారం ఆకస్మికంగా సందర్శించింది. నోడల్ అధికారి గాయపు లింగారెడ్డి ఆధ్వర్యంలోని టీం--2 ఈ తనిఖీ నిర్వహించింది. తనిఖీ సందర్భంగా బృందం తరగతి గదుల్లోకి వెళ్లి బోధన విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించింది. ఉపాధ్యాయులు అనుసరిస్తున్న బోధనా పద్ధతులు, పాఠ్య ప్రణాళిక అమలు, విద్యార్థుల హాజరు శాతం, నోట్స్ నిర్వహణ, ప్రగతి స్థాయిలు వంటి అంశాలను సమీక్షించింది. ముఖ్యంగా ఇంటర్, పదవ తరగతి బోర్డు పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించింది. ప్రతి విద్యార్థి నేర్చుకునే స్థాయిని గుర్తించి, బలహీన విషయాల్లో అదనపు బోధన అందించేలా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని ఆదేశించింది. లెర్నింగ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రోగ్రామ్ (ఎల్ ఐ పి), కంటిన్యూయస్ కంప్రెహెన్సివ్ ఎవాల్యూయేషన్ (సి సి ఈ) అమలు తీరును సమగ్రంగా పరిశీలించిన బృందం, రోజువారీ హాజరు రిజిస్టర్లు, పాఠ్య ప్రణాళికలు, మూల్యాంకన పత్రాలు, విద్యార్థుల ప్రగతి నివేదికలు తదితర రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేసింది. విద్యార్థుల వ్యక్తిగత అభివృద్ధి, నైపుణ్యాల పెంపు, సమయపాలన, పునరావృత అభ్యాసం వంటి అంశాలపై దృష్టి పెట్టాలని సూచించింది. విద్యార్థులకు సబ్జెక్టు వారీగా ప్రత్యేక కోచింగ్ తరగతులు, వారాంతపు పరీక్షలు, మాక్ టెస్టులు నిర్వహించడం ద్వారా ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని బృందం అభిప్రాయపడింది. హాస్టల్ వసతులు, ఆహార నాణ్యత, పరిశుభ్రత, భద్రతా చర్యలను కూడా పరిశీలించి పలు సూచనలు చేసింది.ఈ కార్యక్రమంలో కె. ఆనంద మోహన్ రావు, టి. శ్రీనివాస రావు, ఆర్. రామసంతోష్, డా. ఎం. భాస్కర్, మంద రాజు, చక్రవర్తుల నాగార్జున రావు, చిట్టిబోతుల సంపత్ పాల్గొన్నారు. కళాశాల స్పెషల్ ఆఫీసర్ ఏ. సునితతో పాటు పీజీ సీఆర్‌టి, సీఆర్‌టి బృంద సభ్యులు హాజరయ్యారు.

# చలో భూపాలపల్లి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**• డిటిఎఫ్ మండల అధ్యక్షుడు మడక మధు**




**మహాదేవపూర్, మార్చి 2, (నినాదం):** కేజీబీవీ పాఠశాలల్లో సమస్యలపై ఈనెల 4న జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్ సమీపంలో జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డిటిఎఫ్ మండల అధ్యక్షుడు మడక మధు అన్నారు. సోమవారం ఎంఆర్సి, కేజీబీవీ పాఠశాల వద్ద కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ కేజీబీవీలు సమస్యలకు నిలయంగా మారాయని ఆ పాఠశాలల్లో చదివే విద్యార్థులు అధ్యాపకులు ఇతర సిబ్బంది అనేక సమస్యలతో సతమతమవుతున్నారని సమాన పనికి సమాన వేతనమని చట్టం చేసిన ప్రభుత్వాలే చట్టాన్ని అమలు పరచడం లేదని విమర్శించారు. కేజీబీవీ మరియు గెస్ట్ టీచర్లకు మినిమం టైం స్కేల్ అమలు చేయాలని 28 రోజుల సమ్మె కాలపు వేతనాన్ని చెల్లించాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ప్రభాకర్ రెడ్డి, నాయకులు రాజయ్య, శ్రీనివాస్, సమ్మయ్య, వెంకటేశ్వర్లు, కిరణ్ కుమార్, వీరేశం, ఆంజనేయులు, అనిత, సరితా దేవి, కళ్యాణి, కుమారస్వామి తో పాటు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా దుద్దిల్ల శ్రీపాద రావు జయంతి వేడుకలు





**మహాదేవపూర్, మార్చి 2, (నినాదం):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభాపతి అజాతశత్రువు దుద్దిల్ల శ్రీపాదరావు జయంతి వేడుకలను జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అక్బర్ ఖాన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు దుద్దిల్ల అభిమానులు బస్టాండ్ చౌరస్తాలోని శ్రీపాదరావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ శ్రీపాదరావుతో అనుబంధం ఉన్న వ్యక్తులు అతని జ్ఞాపకాలను గుర్తు చేసుకొని కంటతడి పెట్టారు. మంథని నియోజకవర్గ అభివృద్ధికి చేసిన కృషి , గ్రామీణ అభివృద్ధి, పేదల సంక్షేమం, విద్య సాగునీటి రంగాల్లో ఆయన చేసిన సేవలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. అనంతరం మహాదేవపూర్ లో కేకు కట్ చేసి13వ వార్డు సభ్యురాలు ఫోటో శైలజ వంశీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని ఆయా గ్రామాల్లో శ్రీపాదరావు జయంతి వేడుకలను ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాపు, స్థానిక సర్పంచ్ హసీనా భాను, ఉప సర్పంచ్ శ్రీజ, కట్కం అశోక్, విలాస్ రావు, తడకల జగదీష్, చిటికేసి చక్రధర్, సంతోష్ కళాధర్, రాఘవేంద్ర, రవి చందర్ తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీపాదరావు సేవలు గణనీయం

**• కలెక్టర్ బి.చంద్రశేఖర్**



**నల్లగొండ ప్రతినిధి ఫిబ్రవరి 2(నినాదం) :** దివంగత శాసన సభ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతిని పురస్కరించుకొని సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన శ్రీపాదరావు చిత్రపటానికి జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్,పలువురు అధికారులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఆర్డీవోలు అశోక్ రెడ్డి, శ్రీదేవి, రమణారెడ్డి,కలెక్టరేట్ ఏ ఓ మోతిలాల్,జిల్లా అధికారులు దుద్దిళ్ల శ్రీపాదరావు చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# డ్రాయింగ్ పరీక్షల్లో ప్రభుత్వ బాలికల పాఠశాల విద్యార్థుల హవా



**మహాదేవపూర్, మార్చి 2, (నినాదం):** జనవరి నెలలో నిర్వహించిన టిసిసి (టెక్నికల్ సర్టిఫికెట్ కోర్స్) డ్రాయింగ్ పరీక్షల్లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి హవా కొనసాగించారు. ఈ పరీక్షల్లో 7 గురు విద్యార్థులు పాల్గొనగా 7గురు విద్యార్థులు ఉత్తీర్ణులై విజయం సాధించడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి విద్యార్థులను, శిక్షణ నిచ్చిన ఉపాధ్యాయుడు ఆంజనేయులు అభినందించారు. ఈ సర్టిఫికెట్ తో భవిష్యత్తులో వృత్తివిద్య ఉపాధ్యాయులుగా ఎంపిక కావచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సరిత, మడక మధు, సుధారాణి, సరితా దేవి, ఒలి పాషా, వసుదప్రియ, శ్రీనివాస్, వీరేశం, సమ్మయ్య, లీలారాణి, పూర్ణిమ రజిత, ప్రసూన, దీపిక, అజ్మత్ పాషా, అనూష తో పాటు పలువురు పాల్గొన్నారు.

# పలిమెల మండలంలో శ్రీపాదరావు జయంతి




**మహాదేవపూర్, మార్చి 2, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలంలో దివంగత నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభాపతి దుద్దిల్ల శ్రీపారం జయంతిని ఘనంగా నిర్వహించారు. మండలంలోని బూరుగు గూడెం లో మాజీ ఎంపీపీ కురుసం బుచక్క ఆధ్వర్యంలో శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండలంలోని ఆయా గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు శ్రీపాదరావు జయంతిని ఘనంగా నిర్వహించారు.

# ప్రభుత్వ కార్యాలయాల్లో శ్రీపాద జయంతి



**మహాదేవపూర్, మార్చి 2, (నినాదం):** దివంగత నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభపతి దుద్దిల్ల శ్రీపాదరావు జయంతి వేడుకలను జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో శ్రీపాద విగ్రహానికి ఎంపీడీవో రవీంద్రనాథ్, తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ రామారావు తోపాటు కార్యాలయ సిబ్బంది పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఆయా ప్రభుత్వ కార్యాలయాలలో ఆయా కార్యాలయాల అధికారులు సిబ్బంది శ్రీపాద చిత్రపటాలకు పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాపు, మండల పార్టీ అధ్యక్షుడు అక్బర్ ఖాన్, స్థానిక సర్పంచ్ హసీనాబాను తో పాటు పలు శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కేతావత్ భిల్యా నాయక్, కంకణాల వెంకట్ రెడ్డి



**చింతపల్లి, మార్చి 2 (నినాదం):** మండలంలోని గొడకోండ్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు గ్యార పోషయ్య మనువడు గ్యార తన్మయి, కరుణాకర్ ల కుమారుడు లక్ష్యదిత్ మెదటి పుట్టిన రోజు వేడుకలు మాల్ లోని ఎస్ ఎస్. కన్వెన్షన్ లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భిల్యా నాయక్, కంకణాల వెంకట్ రెడ్డి లు పాల్గొని చిన్నారి లక్షదిత్ ను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండురు శ్రీనివాస్,పూల యాదయ్య, మల్లేష్,గోపి, ఓంకార్ చంద్రయ్య,మోతిరాం నాయక్, జైపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
మంగళవారం 3
మార్చి 2026

# ఘనంగా మాజీ స్పీకర్ శ్రీపాదరావు జయంతి వేడుకలు

-పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో

ఆలయంలో అన్నదానం

-నిస్వార్థ ప్రజా సేవకుడు దుద్దిళ్ల శ్రీపాదరావు

-పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరి రమేష్






**జమ్మికుంట, మార్చి 2 (నినాదం):** జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో పట్టణంలోని శివాలయం బొమ్మల గుడిలో స్వర్గీయ శ్రీ పాదరావు 89వ జయంతి సందర్భంగా మహా అన్నదానం చేయడం జరిగింది. అనంతరం తిరిగి గాంధీ చౌరస్తాలో వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించి కేక్ కటింగ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా మంథని మండలంలోని ధన్వాడ గ్రామంలో జన్మించిన స్వర్గీయ శ్రీ పాద రావు అదిలాబాదులో పంచాయతీ ఇన్స్పెక్టర్ గా పని చేస్తూ, పంచాయతీ ఇన్స్పెక్టర్ గా పనిచేసిన అనుభవం ఆయనకు గ్రామ పరిపాలనపై స్పష్టమైన అవగాహన కలగడంతో పేద ప్రజలకు ప్రజాసేవ చేయాలనే ఉద్దేశంతో నాగపూర్ లో న్యాయ శాస్త్రం చదివి న్యాయవాదిగా సేవలందించారు. రైతు కష్టాలు పల్లె ప్రజల ఆవేదనలు ఆయనకు ప్రత్యక్ష అనుభవాలతో రాజకీయాల్లోకి రావాలనే ఆలోచన లేనప్పటికీ ఆ ప్రాంత ప్రజలు శ్రీపాదరావు నాయకత్వాన్ని కోరగా, ఆయన వరుసగా రెండుసార్లు సర్పంచిగా ఎన్నికై, మహదేవ్పూర్ సమితి అధ్యక్షుడిగా, మంథని ల్యాండ్ మార్ గేజ్ బ్యాంకు చైర్మన్ గా పనిచేశారని తెలిపారు. ఈ దశలోనే ఆయన ప్రజా నాయకుడిగా ఒక్కో మెట్టు పైకి ఎదిగి 1983లో తెలుగుదేశం ప్రభంజనం మధ్య కాంగ్రెస్ అభ్యర్థిగా మంథని నుంచి పోటీ చేసి విజయం సాధించడం సాధారణ విషయం కాదు, ప్రజల విశ్వాసం ఆయనకు రాజకీయ బలంగా మారింది. మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై మంథని నియోజక వర్గం అభివృద్ధికి నిబద్ధతతో కృషిచేసి రహదారులు, సాగునీటి సదుపాయాలు విద్యాసంస్థలు సంక్షేమ పథకాలు ఇలా ఆయన ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసి మంథని రూపురేఖలు మార్చారని. 1994లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ గా ఏకగ్రీ వంగా ఎన్నిక కావడం ఆయనకు లభించిన అత్యు న్నత గౌరవం అని చెప్పక తప్పదని పేర్కొన్నారు. అదేవిధంగా ఈ ప్రాంతం నుండి ఎంతోమందికి రాజకీయ గురువుగా వారు చిరస్థాయిగా నిలిచిపో యారని వారి అడుగుజాడల్లో వారి కుమారులైన ఐటీ శాఖ మంత్రిదుద్దిల్ల శ్రీధర్ బాబు , కాంగ్రెస్ పార్టీ టిపిసిసి ప్రధాన కార్యదర్శి శీను బాబు, తెలంగాణ ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం నిరంతరముగా శ్రమిస్తూ సేవలందిస్తున్న దుద్దిల్ల కుటుంబ సభ్యులకు తెలంగాణ ప్రజల తరఫున కాంగ్రెస్ పార్టీ శ్రేణుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి ఎగ్జిక్యూటివ్ మెంబర్ సాయిని రవి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు సారంగపాణి, ఫిషరీష్ రాష్ట్ర కమిటీ సభ్యులు పింగిలి రాకేష్, మరియు జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్స్ చందారాజు,దిడ్డి రాము, ఒగ్గు రమేష్ ,మాచర్ల రాజు గౌడ్, కుతాడి తిరుపతి,పాతకాల మౌనిక అనిల్,యాట్ల సునీత అశోక్, మాజీ మార్కెట్ డైరెక్టర్ ఎండి సలీం, ఎగ్గని శ్రీనివాస్ యువజన కాంగ్రెస్ నాయకులు పర్లపెల్లి నాగరాజ్,ఎండి సజ్జు, పంజాల అజయ్, పాతకాల రమేష్,శ్రీకాంత్, దొడ్డె సదానందం,రాజు, పవన్, ప్రవీణ్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## చికెన్ వ్యర్థాలపై ఆకెనపల్లి పంచాయతీ ఉక్కుపాదం..!

### -కుక్కల దాడులకు చెక్.. నియమాలు అతిక్రమిస్తే కఠిన చర్యలు



**గోదావరిఖని మార్చి 02 (నినాదం):** అంతర్గాం మండలం, ఆకెనపల్లి:గ్రామంలో పెరుగుతున్న వీధి కుక్కల సమస్యకు అడ్డుకట్ట వేసేందుకు ఆకెనపల్లి గ్రామ పంచాయతీ కఠిన నిర్ణయం తీసుకుంది. చికెన్ సెంటర్ల నిర్వాహకుల నిర్లక్ష్యం వల్ల గ్రామస్తులు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ప్రత్యేక సమావేశం నిర్వహించి స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసింది. సోమవారం గ్రామ సర్పంచ్ గాదె స్రవంతి సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో చికెన్ సెంటర్ల నిర్వాహకులకు కఠిన హెచ్చరికలు జారీ చేశారు. కుక్కల స్వైర విహారానికి కారణం ఇదే చికెన్ సెంటర్ల నుంచి వెలువడే మాంసం వ్యర్థాలను రోడ్లపై, బహిరంగ ప్రదేశాల్లో పడవేయడం వల్ల వీధి కుక్కలు వాటికి అలవాటు పడుతున్నాయని సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యర్థాలను తిని మందలుగా తయారైన కుక్కలు గ్రామ ప్రజలపై, ముఖ్యంగా చిన్నారులపై దాడులకు తెగబడుతున్నాయని తెలిపారు. దీంతో గ్రామంలో భయాందోళనలు నెలకొన్నాయని చెప్పారు. నిర్వాహకులకు కఠిన ఆదేశాలుగ్రామ కార్యదర్శి కోడిపుంజుల రమేష్తో కలిసి సర్పంచ్ పలు సూచనలు చేశారు: చికెన్ వ్యర్థాలను ఎట్టి పరిస్థితుల్లోనూ బహిరంగ ప్రదేశాల్లో పడవేయకూడదు.కనీసం 1 నుంచి 2 మీటర్ల లోతు గుంత తవ్వి వ్యర్థాలను అందులో వేసి మట్టితో పూడ్చివేయాలి.పరిశుభ్రత పాటించని పక్షంలో పంచాయతీ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటారు.గ్రామ పరిశుభ్రత, ప్రజల భద్రతే పంచాయతీ లక్ష్యమని సర్పంచ్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో చికెన్ సెంటర్ నిర్వాహకులు బొద్దుల రమేష్, దూస లక్ష్మణ్, ఉత్తమ్ పోచయ్య, మదరవేణి గట్టయ్యతో పాటు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## మేయర్ కు విలేకరుల ఆత్మీయ సన్మానం



**యైటింక్లయిన్ కాలనీ, మార్చి 02, (నినాదం):** రామగుండం కార్పొరేషన్ ప్రథమ పౌరునిగా బాధ్యతలు స్వీకరించిన నగర మేయర్ మహంకాళి స్వామిని సోమవారం విలేకరులు ఆత్మీయంగా సన్మానించారు. స్థానిక ప్రెస్ భవన్ లో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో పట్టణ విలేకరులు పూలమాలలతో సత్కారించి శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. అలాగే కాలనీలోని పరిధిలోని వివిధ డివిజన్లలో గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లను సైతం ఆత్మీయంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ భవన్ కోఆర్డినేటర్ గసిగంటి రవీందర్, పాత్రికేయులు దొరగండ్ల సాంబమూర్తి, మేదరి నర్సింగా రావు, వంకాయల కనకయ్య, జాన్ సుందర్, మంద మహేందర్ రెడ్డి, జల్లి శంకర్, ఆరె శివకుమార్, కొమురయ్య, కుర్మ శ్రీనివాస్ లతో పాటు కాంగ్రెస్ దాని అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## శ్రీపాదరావు జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి


### -గవర్నమెంట్ స్కూల్ కి వాటర్ డిస్పెన్సర్ అందజేత



**యైటింక్లయిన్ కాలనీ, మార్చి 02, (నినాదం):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దివంగత దుద్దిళ్ల శ్రీపాద రావును ప్రతీ ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని, అయన ఆశయాల సాధనకు కృషి చేయాలని పలువురు కాంగ్రెస్ నాయకులు అన్నారు. సోమవారం దుద్దిళ్ల శ్రీపాద రావు జయంతిని పురస్కరించుకొని రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 15వ డివిజన్ వెంకట్రావు పల్లిలోని గవర్నమెంట్ స్కూల్లో మాజీ ఎంపీటీసీ బత్తిని శ్రీనివాస్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా నాయకులు అయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులార్పించారు. శ్రీపాదరావు స్మారకార్థం పాఠశాలకు కూల్, హాట్ వాటర్ డిస్పెన్సర్ ను అందజేశారు. ఈ సందర్బంగా ఎంపీటీసీ శ్రీనివాస్ మాట్లాడుతూ...సొంత పార్టీ వెన్నుపోటుదారుల కుట్రతో అత్యాల్ప ఓట్లతో ఓడినప్పటికీ కుంగిపోకుండా నిత్యం ప్రజాసేవా, డివిజన్ సమస్యల పరిష్కారం, అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బదావత్ శంకర్ నాయక్, దేవనపల్లి చక్రపాణి, అనుమ స్వరూప రాములు, మారెల్లి సుశీల రాజిరెడ్డి, కొండగట్టు దేవస్థానం మాజీ డైరెక్టర్ జక్కుల దామోదర్ రావు, బండ రమేష్ రెడ్డి, మాషుక్ రబ్బానీ, నవీన్, గడ్డం సతీష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కష్టాలతో కలెక్టరేట్‌కు..

# ఆదుకోవాలంటూ అర్జీలు



**మంచిర్యాల, మార్చి 2(నినాదం):** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాసరావు తో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మంచిర్యాల పట్టణానికి చెందిన గజెల్లి నర్సయ్య తన భూమిలోకి కొందరు అక్రమంగా చొరబడి బోర్ వేశారని, ఈ విషయమై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండలం దుగ్నేపల్లి గ్రామానికి చెందిన కాసిపాక విజయ్ కుమార్, బెల్లంపల్లి పట్టణం కాంట్రాక్టర్ బస్తీకి చెందిన దాగం చరణ్ తాము తెలంగాణ మలిదశ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొని పోరాడామని, తమ పేర్లను ఉద్యమకారుల జాబితాలో నమోదు చేయాలని కోరుతూ వేరువేరుగా అర్జీలు సమర్పించారు. భీమిని మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ అబ్ రార్ తమ తాత ముత్తాతలకు చెందిన షెత్ సింధీ భూములను అన్యాక్రాంతం కాకుండా తమకు వర్తించే విధంగా న్యాయ సహాయం అందించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తాండూర్ మండలం చౌటపల్లి గ్రామానికి చెందిన చునార్కర్ తారాబాయి, చునార్కర్ శ్యాం రావు తాము సంవత్సరాలుగా కాస్తు, కబ్జాలో ఉండి సాగు చేసుకుంటున్న భూమికి నూతన పాసుపుస్తకాలు మంజూరు చేయాలని కోరుతూ వేరువేరుగా అర్జీలు సమర్పించారు. మందమర్రి మండలం అందుగులపేట గ్రామానికి చెందిన బొద్దుల స్వప్న దివ్యాంగురాలు అయిన తనకు ప్రభుత్వ పథకాలు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయంలో వార్షికోత్సవాలకు సర్వం సిద్ధం

ఆలయ కమిటీ చైర్మన్

సిరిమల్లె జయేందర్



**జమ్మికుంట, మార్చి 2 (నినాదం):** అపరిశపరిమలగా ప్రసిద్ది చెందిన జమ్మికుంట పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయం లో 27 వ వార్షిక మహోత్సవాలు ఈనెల 4 నుండి ప్రారంభమవుతున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు సిరిమల్లె జయేందర్ గురుస్వామి తెలిపారు. స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సర పాల్గుణ బహుళ పాడ్యమి బుధవారం ఉత్తర నక్షత్రం ముహూర్తమున జమ్మికుంట అయ్యప్పస్వామి దేవాలయ 27 వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించ బడును. ఈ సందర్భంగా ఉదయం 5 గంటల కు సుప్రభాతం గణపతి పూజ, పుణ్యాహ వాచనం ,సర్వతో మండపారా ధన అష్టోత్తర కలశ పూజ గణపతి హోమం నవగ్రహ రుద్ర హోమం జయాది హోమం బలిహరణ ,మహాపూర్ణాహుతి అయ్యప్ప స్వామి వారికి అష్టోత్తర కలశ ఘటాభిషేకం విశేషమైన ద్రవ్యముల చేత అష్టాభిషేకం మధ్యాహ్నం 1 అన్నప్రసాద వితరణ చేయబడునని జయేందర్ ఒక ప్రకటనలో తెలిపారు.కావున భక్తులందరూ అధిక సంఖ్యలో హాజరై స్వామివారికి కృపకు పాత్రులు కావాలని అయ్యప్ప స్వామి కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలు ఆలయ ప్రధానార్చకులు కృష్ణ యజుర్వేద స్మార్త పండితులు బ్రహ్మశ్రీ గొడవర్తి శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని పేర్కొన్నారు.

## క్రీడాకారుల్లో ప్రతిభను వెలికి తీయడమే

# పీఎం సంసద్ క్రీడా మహోత్సవం





హుజరాబాద్ ఏసిపి

వాసంశెట్టి మాధవి

క్రీడా పోటీలను ప్రారంభించిన ఏసిపి

**జమ్మికుంట, మార్చి 2 (నినాదం):** కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేసిందని, క్రీడాకారులోని ప్రతిభను వెలికి తీయడం కో సం ప్రతి ఏటా పీఎం సంసద్ క్రీడా మహోత్సవం పేరిట కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తెలిపారు.ప్రధాన మంత్రి సంసద్ క్రీడా మహోత్సవం సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గ స్థాయిలో హై స్కూల్ గ్రౌండ్ హుజురాబాద్ లో సోమవారం క్రీడలను నిర్వహించారు. ముఖ్య అతి ధిగా హుజురాబాద్ ఏసిపి మాధవి ఎంఈఓ శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వివిధ మండలాల నుండి క్రీడాకారులు ముందుగా పరిచయం చేసుకొని నిర్వా హకులు, బిజెపి నాయకులతో కలిసి పోటీలను ప్రారం భించారు.వాలీ బాల్, కబడ్డీ, ఖోఖోతో పాటుగా అథ్లెటిక్స్ క్రీడలను నిర్వహించారు.క్రీడల్లో ప్రతిభా పాటవాలను చూపించిన వారికి విద్యా రంగాల్లో రిజర్వేషన్ లభిస్తుం దని పేర్కొన్నారు.క్రీడలతో దేహ దారుఢ్యం పెరిగుతుందని అన్నారు. పాఠశాల స్థాయి నుండే క్రీడల పై శ్రద్ధ చూపించేలా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని అన్నారు. దేశ స్థాయిలో ప్రతీ నియోజకవర్గ స్థాయి నుండి పార్ల మెంట్ స్థాయి వరకు ఇటువంటి క్రీడలను నిర్వహిం చేందుకు భారత ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వం లో ఎంపీ లకు ఆదేశించారని పేర్కొన్నారు. స్థానిక ఎంపీ కేంద్ర మంత్రి బండి సంజయ్ సహకారం తో ఈ క్రీడలను నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హుజురాబాద్ ఏ సి పి మాధవి ఎం ఈ ఓ శ్రీనివాస్ బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి బిజెపి సీనియర్ నాయకులు గుజ్జ శ్రీనివాస్ కార్యక్రమ అసెంబ్లీ ఇంచార్జ్ కార్యక్రమ కోఆర్డినేటర్ కనుమల్ల గణపతి గారు నరసింహ రాజు ఆకుల రాజేందర్ చైతన్య రెడ్డి లావణ్య మోటపోతుల రాకేష్ నూనె మనోజ్ జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ పట్టణ కౌన్సిలర్ శీలంశ్రీనివాస్ జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు వినవంక మండల అధ్యక్షులు బత్తిని నరేష్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రెసిడెంట్ సారయ్య జిల్లా కబడ్డీ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ అంజన్న బిజెపి కౌన్సిల్ మెంబర్ రావుల వేణు బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు గంగి శెట్టి ప్రభాకర్ తూముల శ్రీనివాస్ మాజీ పట్టణ అధ్యక్షులు గంగి శెట్టి రాజు మాజీ ఫ్లోర్ లీడర్ పైళ్ల వెంకట్ రెడ్డి హుజురాబాద్ పట్టణ మాజీ కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ మండల రాష్ట్రట సెక్రెటరీ చిరుత శ్రీనివాస్ మరియు హుజురాబాద్ సివిల్ హాస్పిటల్ బృందం కౌన్సిలర్లు కొలుగురు సుమలత కౌన్సిలర్ దామెర అనూష అనురాగ్ తూర్పాటి లక్ష్మీ దుర్గ రాజు కౌన్సిలర్ కొండ ప్రశాంతి మురళి జమ్మికుంట కౌన్సిలర్ చందన శంకర్ పస్తాం కుమార్ మరియు భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో సహాయ కమిటీ ఏర్పాటు



**జమ్మికుంట, మార్చి 2 (నినాదం) :** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 15 వ వార్డు కేశవపూర్ అంగన్వాడి కేంద్రాన్ని సోమవారం వార్డ్ కౌన్సి లర్ పాతకాల మౌనిక అనిల్ సందర్శించారు. ఈ సంద ర్భంగా అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి సహాయక కమిటీ ఏర్పాటు చేసినట్లు కౌన్సిలర్ మౌనిక తెలిపారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు సీమంతం కార్య క్రమాన్ని అట్టహాసంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ జడ్పిటి స్త్రీలు బాలిం తలు అంగన్వాడి కేంద్రానికి ప్రతిరోజు వచ్చి నాణ్యమైన భోజనాన్ని చేయవలసిందిగా సూచించారు. అంగన్వాడి కేంద్రానికి వచ్చే విద్యార్థులకు చిన్న పిల్లలకు నాణ్యమైన రుచికరమైన భోజనాన్ని అందించాలని ప్రభుత్వం అంగన్వాడీలకు నాణ్యమైన వస్తువులను సరఫరా చేస్తుందని వీటిని విద్యార్థులకు అందించి వారి ఆరోగ్యానికి ఎదుగుదలకు తోడ్పాటు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బైరి సురేష్ అంగన్వాడీ టీచర్ శివ భారతి హెల్పర్ సునీత తోపాటు తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## తెలంగాణ క్రీడా పాఠశాలల్లో 4వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

**నిర్మల్ ప్రతినిధి, మార్చ్ 02.( నినాదం):** తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడే క్రీడా పాఠశాలల్లో 20262027 విద్యా సంవత్సరానికి గాను 4వ తరగతిలో ప్రవేశాల కోసం అర్హులైన బాలబాలికల నుండి ఆన్లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు నిర్మల్ జిల్లా యువజన మరియు క్రీడల అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతిభావంతులైన చిన్నారులను చిన్న వయస్సులోనే గుర్తించి, వారికి సరైన శిక్షణ ఇచ్చి రాష్ట్ర, జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయి ఛాంపియన్లుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ ఎంపిక ప్రక్రియను చేపట్టారు. ఈ ప్రవేశాల కోసం ఆసక్తి గల అభ్యర్థులు ఫిబ్రవరి 26 నుండి మార్చి 4, 2026 వరకు అధికారిక వెబ్సైట్ ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవాలి. ప్రవేశం కోరే విద్యార్థులు సెప్టెంబర్ 1, 2017 నుండి ఆగస్టు 31, 2018 మధ్య జన్మించి ఉండాలి.ఎంపిక ప్రక్రియ మూడు దశల్లో నిర్వహించబడుతుంది. మండల స్థాయి ఎంపికలు మార్చి 13 నుండి 17 వరకు, జిల్లా స్థాయి ఎంపికలు మార్చి 28 నుండి ఏప్రిల్ 1 వరకు, మరియు రాష్ట్ర స్థాయి ఎంపికలు ఏప్రిల్ 27 నుండి మే 1 వరకు జరుగుతాయి. అభ్యర్థుల శారీరక సామర్థ్యాన్ని పరీక్షించడానికి ఎత్తు, బరువు, 30 మీటర్ల రన్, షటిల్ రన్, వెర్టికల్ జంప్, మెడిసిన్ బాల్ పుట్ మరియు 800 మీటర్ల పరుగు వంటి మొత్తం 9 రకాల మోటార్ క్వాలిటీ పరీక్షలను నిర్వహిస్తారు. జిల్లా స్థాయి ఎంపికల్లో కనీసం 10 పాయింట్లు సాధించిన విద్యార్థులు మాత్రమే రాష్ట్ర స్థాయి ఎంపికలకు అర్హత పొందుతారు.దరఖాస్తు చేసుకునే సమయంలో విద్యార్థులు ఆధార్ కార్డు, జనన ధృవీకరణ పత్రం, ప్రస్తుత పాఠశాల నుండి బోనాఫైడ్ సర్టిఫికేట్, 3వ తరగతి ప్రోగ్రెస్ రిపోర్ట్, కమ్యూనిటీ సర్టిఫికేట్ మరియు ఐదు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలను సిద్ధంగా ఉంచుకోవాలి. ఎంపికైన అభ్యర్థులకు మే 13, 14 తేదీల్లో కౌన్సెలింగ్ నిర్వహించి, జూన్ 12న పాఠశాలల్లో రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా క్రీడల అధికారి కోరారు.

## శ్రీపాదరావు సేవలు మరువలేనివి



**మంచిర్యాల, మార్చి 2(నినాదం):** మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు సేవలు మరువలేనివని శ్రీరాంపూర్ జిఎం శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం జిఎం కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు శ్రీపాదరావు ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జీఎం సత్యనారాయణ, డీజీఎం (ఫైనాన్స్) సుమలత, సీనియర్ పిఓలు మురళి, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీపాదరావు ఆశయాలను కొనసాగిద్దాం

### -కలెక్టర్ కె.హరిత




**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, మార్చి 2 (నినాదం) :** రాష్ట్రానికి ఎనలేని సేవలు అందించిన దుద్దిళ్ల శ్రీపాదరావు ఆశయాలను కొనసాగిద్దామని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. సోమవారం దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు తో కలిసి శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ గా, మంథని నియోజకవర్గ శాసనసభ్యులుగా శ్రీపాదరావు రాష్ట్రానికి ఎనలేని సేవలు అందించారన్నారు. రాజకీయాలలో అజాత శత్రువుగా, గాంధీయవాదిగా పేరు పొందారని, విలువల ఆధారిత రాజకీయాలకు నిదర్శనంగా వ్యవహరించారన్నారు.రాష్ట్ర ప్రజలకు శ్రీపాదరావు అందించిన సేవలు సదా స్మరణీయమన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, కలెక్టరేట్ పరిపాలన అధికారి కిరణ్, ఉద్యోగులు పాల్గొన్నారు.

## 8న అంతర్జాతీయ మహిళా

# పారిశ్రామిక దినోత్సవ సభ

### -తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోడం గణేష్



**నిర్మల్ ప్రతినిధి, మార్చ్ 02.(నినాదం):** అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం పురస్కరించుకుని మార్చి 8, 2026న మావల మండలం కొమురం భీం కాలనీలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి (తుడుం దెబ్బ) రాష్ట్ర, జిల్లా నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం నిర్మల్‌లో ఆదివాసి సంఘం నాయకులతో కలిసి సభకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోడం గణేష్ మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకగారి భూమయ్య మాట్లాడుతూ, మహిళలకు పూర్తిస్థాయిలో స్వేచ్ఛ, సమానత్వం మరియు స్వయం పరిపాలన హక్కులు కల్పించాల్సిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు. సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని, అయితే నేటికీ మహిళలపై అణచివేత, వరకట్న హత్యలు, భ్రూణ హత్యలు మరియు గృహహింస వంటి ఘటనలు నిత్యం ఎక్కడో ఒకచోట జరుగుతూనే ఉండటం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ అన్యాయాలకు వ్యతిరేకంగా గళమెత్తడానికి మరియు మహిళా సాధికారతను చాటిచెప్పడానికి ఏర్పాటు చేసిన ఈ సభకు అన్ని వర్గాల ప్రజలు, ముఖ్యంగా మహిళలు, ప్రజాస్వామికవాదులు, మేధావులు, బుద్ధిజీవులు, కార్మిక కర్షక వర్గాలు మరియు ఆదివాసీలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సాకి లక్ష్మణ్, దుర్వ నగేష్ ప్రధాన్ పురోహిత్ సేవా సంఘం రాష్ట్ర నాయకులు వర్కింగ్ ప్రెసిడెంట్ సుంచు శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి తోడసం గోవర్ధన్, జిల్లా సంయుక్త కార్యదర్శి సురపు సాయన్న, జిల్లా నాయకులు మంద మల్లేష్, లింగన్న, పోతురాజు శ్రీనివాస్, భీమేష్, రామకృష్ణ , ఫిరాజి పెందుర్ మాధవ్ మెస్రం నగేష్ సాకారం ఆనంద్ తదితరులు పాల్గొన్నారు

# నినాదం
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

మంగళవారం 3
మార్చి 2026


## 6, 7న జాతీయ సదస్సులను జయప్రదం చేయండి

### -వివిధ రాష్ట్రాలకు చెందిన 60 మంది ప్రతినిధులు

### కాకతీయ యూనివర్శిటీ



**పాలేరు మార్చి 02( నినాదం):**
స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఈనెల 6,7 తేది లలో జరిగే జాతీయ సదస్సు ను జయప్రదం చేయాలని కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్. ఆలేటి పరంజ్యోతి కోరారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో సోమవారం విలేకర్ల సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.జాతీయ శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో ఎకోస్ ఆఫ్ ది పాస్ట్ బీమ్స్ ఆఫ్ లైట్. ఎక్స్ ప్లోరింగ్ ది సైంటిఫిక్ పినామినా బిహైండ్ తెలంగాణ ఆర్కిటెక్చర్ అనే అంశం పై జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్థానిక కాలేజీ లో తొలిసారిగా పీఎమ్ ఉషా(రూసా) మరియు తెలంగాణ ఉన్నత విద్యా మండలి సౌజన్యంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాతీయ స్థాయి సదస్సు కు వివిధ యూనివర్శిటీ, కళాశాలలకు చెందిన ప్రతినిధులు హాజరు కానున్నట్లు తెలిపారు. వివిధ రాష్ట్రాలకు చెందిన మొత్తం 60 మంది ప్రతినిధులు రానున్నట్లు తెలిపారు. జాతీయ సదస్సు ను కాకతీయ యూనివర్శిటీ వైస్ చాన్సలర్ ప్రతాప్రెడ్డి ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జాతీయ సదస్సు ను విజయవంతం చేయాలని కోరారు. ఈ విలేకర్ల సమావేశంలో సదస్సు కన్వీనర్ డాక్టర్.నర్సింగ్ శ్రీనివాసరావు, కో-ఆర్డినేటర్ డాక్టర్.రమేష్, టాస్క్ కో-ఆర్డినేటర్ డాక్టర్.ఎస్.నారాయణ స్వామి ఇతర అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి పట్టణ అభివృద్ధికి సహకరించాలి

### -మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్



**కల్వకుర్తి, మార్చి 2 (నినాదం) :**
కల్వకుర్తి పట్టణ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాధవత్ సంతోష్ ను కల్వకుర్తి మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ కోరారు. సోమవారం కౌన్సిలర్లుతో కలిసి పూల బొకే ఇచ్చి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కల్వకుర్తిలో నెలకొన్న సమస్యలను కలెక్టర్ కు విన్నవించారు. అలాగే ఎస్సీ షాపింగ్ కాంప్లెక్స్ దుకాణ సముదాయలను పెంచాలని కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శానవాజ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, కౌన్సిలర్ లు మబ్బు రామరాజు,కుడుముల చంద్రకాంత్ రెడ్డి,గణేష్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి మాజీ కౌన్సిలర్ గోరటి శ్రీనివాసులు,చిన్న, నాయకులు మబ్బు సాయిలు,రావుల కేశవులు, పంబళ్ల కుమార్,బంగారి,పడకంటి వెంకటేష్,దున్న సురేష్, ఏనుగొండ నరేందర్, కృష్ణ, శ్రీను, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న, బీరప్ప గుడి అభివృద్ధికి విరాళాలు



**చేవెళ్ల మార్చ్ 02 (నినాదం):-** చేవెళ్ల మండలంలోని నాంచేరి గ్రామంలో మల్లన్న, బీరప్ప గుడి అభివృద్ధి కోసం స్థానిక ప్రజాప్రతినిధులు, దాతలు ముందుకు వచ్చారు. చేవెళ్ల మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు, 12వ వార్డు కౌన్సిలర్ అత్తెల్లి మనిషా అనంతరెడ్డి రూ.51 వేల విరాళాన్ని ఆలయ అభివృద్ధి నిధికి అందజేశారు.అలాగే చేవెళ్ల మాజీ ఎంపీపీ మల్ గారి విజయలక్ష్మి రమణారెడ్డి, డా. వైభవ్ రెడ్డి రూ.51 వేల విరాళాన్ని అందించారు.ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి సహకరించిన దాతలను గ్రామస్తులు ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజాప్రతి నిధులు, దాతలు ఇదే విధంగా సహకరించాలని గ్రామ పెద్దలు ఆకాంక్షించారు.

## చిన్నారులకు పౌష్టికాహారం పంపిణీ

### కౌన్సిలర్ రాజేష్ కుమార్



**కల్వకుర్తి, మార్చి 2 (నినాదం) :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టిక పదార్థాలను చిన్నారుల తల్లిదండ్రులు గర్భిణీ స్త్రీలు సద్వినియోగం చేసుకోవాలని 22వ వార్డు కౌన్సిలర్ కొల్లోజు రాజేష్ కుమార్ సూచించారు. సోమవారం కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమానికి కౌన్సిలర్ కొల్లోజు రాజేష్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మున్సిపల్ కౌన్సిలర్ చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం ఆయన గర్భిణీ స్త్రీలకు, చిన్నారుల తల్లులకు పౌష్టిక ఆహారంతో పాటు గుడ్లు,పాలు,పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రం టీచర్ ఫాతిమా,సిబ్బంది కౌన్సిలర్ ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంతియాజ్ ఖాన్, మల్లికార్జున్,శివ,తదితరులు పాల్గొన్నారు.

## మౌలికల సదుపాయల కల్పనకు కృషి చేస్తా

### -కౌన్సిలర్ మధ్యల శ్రీనివాస్



**చేవెళ్ల మార్చ్ 02 (నినాదం):-** చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని 14 వార్డులో కౌన్సిలర్ మద్దెల శ్రీనివాస్ వార్డు ఆఫీసర్ తో కలిసి పర్యటించారు. డ్రైనేజీ సమస్య, నీటి సమస్య ఉందని వార్డు ప్రజలు కౌన్సిలర్ దృష్టికి తీసుకొచ్చారు. డ్రైనేజి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని, నీటి సమస్య ఉన్న చోటకొత్త బోర్లు, పాత బోర్లకు ఫ్లెషింగ్ చేయిస్తానని హామీ ఇచ్చారు. వార్డు ప్రజలకు ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఆయన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బ్యాగరి రాములు, మాజీ వార్డు సభ్యులు అశోక్ తదితరులు ఉన్నారు.

# కోమటికుంట చెరువులో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోండి

### -జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన ఆకుల సతీష్



**కుత్బుల్లాపూర్, మార్చి 2 (నినాదం) :**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లిలోని కోమటికుంట సరస్సు ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్‌లో అక్రమ నిర్మాణాలపై జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జరిగిన ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్ విజేందర్ రెడ్డి కి ఆకుల సతీష్ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ బాచుపల్లి ప్రాంతంలో కోమటికుంట సరస్సు ఒక గుర్తింపు పొందిన జలాశయం కాగా, దాని పూర్తి నిల్వ స్థాయి ( ఎఫ్ టి ఎల్) బఫర్ జోన్ ప్రాంతాలు చట్టపరంగా రక్షించబడాలి. ఎం/ ఎస్ (వీ/ం) వాసవి కన్స్ట్రక్షన్స్ వారు 8 బ్లాకులు, 9 నిర్మాణాన్ని ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ పరిధిలో చేపట్టినట్లు గత అధికారిక సంయుక్త పరిశీలనల్లో వెల్లడైంది.ఈ విషయంపై ఇప్పటికే సంబంధిత శాఖలు రెండు సార్లు తనిఖీలు నిర్వహించి నివేదికలు సమర్పించాయి. బాచుపల్లి పోలీస్ స్టేషన్‌లో 2క్రిమినల్ కేసులు సహితం నమోదు చేయబడ్డాయి. ప్రజాహిత దృష్ట్యా ఈ అంశంపై పి ఐ ఎల్ నెంబర్ . 74/2023, డబ్ల్యు పి నెంబర్.35954/2024 ప్రకారం హైకోర్టులో దాఖలయ్యాయి. గౌరవ హైకోర్టు 09-09-2025 తేదీన ఇచ్చిన ఉత్తర్వులో సంబంధిత హైడ్రా, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులకు రికార్డుల పరిశీలన, పునఃసర్వే, సరిహద్దుల గుర్తింపు, అక్రమ నిర్మాణాలపై చర్యలు మూడు నెలల్లో పూర్తి చేయాలని ఆదేశించింది. ఇప్పటివరకు తుది డీమార్కేషన్ లేదా సర్వే, అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోకుండా అధికారులు సహకరిస్తున్నారని, హెచ్ఎండిఏ కమిషనర్ సెప్టెంబర్ నెలలో వాసవి కన్స్ట్రక్షన్ కు అనుకూలంగా తప్పుడు ఉత్తర్వుల ఆధారంగా 8,9 రివైజ్డ్ ఎన్వోసీ లేకుండా నిర్మాణంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సాగునీటి, రెవెన్యూ శాఖల తప్పనిసరి ఎన్ ఓ సి లు లేకుండానే నిర్మాణం కొనసాగుతున్నది. ఇది చట్టపరమైన నిబంధనల ఉల్లంఘనకే జరుగుతున్నదని, న్యాయస్థానశీ ఉత్తర్వులకు విరుద్ధంగా పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఇప్పటికైనా రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు చెరువు ఎఫ్ టి ఎల్ /బఫర్ జోన్లో రివైజ్డ్ ఎన్వోసీ లేకుండా నిర్మాణం చేస్తున్న వాసవి కన్స్ట్రక్షన్ ఎనిమిది తొమ్మిది బ్లాకుల నిర్మాణాలను తక్షణమే నిలుపుదల చేయాలని, కోమటికుంట చెరువును పరిరక్షణకు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ



కార్యక్రమంలో అరుణ్ రావు, శ్రీనివాస్, ఈశ్వర్ రెడ్డి, ఎల్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్‌కు ఘన సన్మానం

**అశ్వాపురం, మార్చి 2:( నినాదం):**
అశ్వాపురం మండలంలోని మొండికుంట గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వర్తిస్తూ బదిలీపై వెళ్తున్న ప్రవీణ్ కుమార్‌కు సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మర్రి సంధ్య ఆధ్వర్యం వహించారు.గ్రామపంచాయతీ అభివృద్ధి పనుల్లో ప్రవీణ్ కుమార్ చురుకుగా వ్యవహరించారని, నిబంధనలకు లోబడి పారదర్శకంగా తన విధులను నిర్వర్తించారని సర్పంచ్ మర్రి సంధ్య కొనియాడారు. గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంలో ఆయన పాత్ర ప్రశంసనీయమని తెలిపారు. ప్రజల సమస్యలను శ్రద్ధగా విని పరిష్కరించే ప్రయత్నం చేసిన అధికారిగా ఆయనకు మంచి గుర్తింపు లభించిందన్నారు.ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్‌కు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. గ్రామంతో ఆయనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ పలువురు గ్రామస్థులు భావోద్వేగానికి లోనయ్యారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి కార్యదర్శి సంధ్య, మాజీ సర్పంచ్ మర్రి మల్లారెడ్డి, ఉపాధి హామీ



ఫీల్డ్ అసిస్టెంట్ భాస్కర్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.బదిలీపై వెళ్తున్నప్పటికీ మొండికుంట గ్రామ అభివృద్ధి తనకు ఎప్పటికీ స్మరణీయమని ప్రవీణ్ కుమార్ తెలిపారు. గ్రామ ప్రజల సహకారం వల్లే తాను సమర్థవంతంగా సేవలందించగలిగానని ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## లింగాలపల్లి ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే జారె

**దమ్మపేట, మార్చి 2(నినాదం):**
మండల పరిధిలోని లింగాలపల్లి ప్రభుత్వ పాఠశాలను సోమవారం స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ ఆకస్మికంగా సందర్శించారు. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా పాఠశాలలో నేరుగా తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. ఏ తరగతి చదువుతున్నారు, భవిష్యత్తులో ఏమవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నారో విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కొంతమందిని పాఠాలు చదివిస్తూ మరికొంతమందిని ప్రశ్నలు అడిగి వారి శక్తిని పరిశీలించారు. పిల్లలు ధైర్యంగా సమాధానాలు చెప్పడం పట్ల ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు. ఇదే పాఠశాలలో ఆయన శ్రీమతి వరలక్ష్మి ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్న సందర్భంలో కూడా ఏమాత్రం ప్రత్యేకత చూపకుండా సాధారణంగానే పాఠశాల పనితీరును పరిశీలించారు.



అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడుతూ బోధన విధానం విద్యార్థుల హాజరు శాతం పాఠశాలలో వసతులు తదితర విషయాలు అడిగి తెలుసుకున్నారు.

# తుమ్మలచెరువు అడవిలో మంటలు

**అశ్వాపురం, మార్చి 2 (నినాదం):**
అశ్వాపురం మండల పరిధిలోని తుమ్మలచెరువు రక్షిత అటవీ ప్రాంతంలో ప్రమాదవశాత్తు చెలరేగిన అగ్ని ప్రమాదాన్ని అటవీ శాఖ సిబ్బంది సమయస్ఫూర్తితో అదుపులోకి తీసుకువచ్చారు. మంటలు సమీప అటవీ విస్తీర్ణాలకు వ్యాపించకుండా ఎయిర్ బ్లోయర్‌ల సహాయంతో అడ్డుకుని మరింత నష్టం జరగకుండా కాపాడారు.ఈ అగ్ని ప్రమాద నియంత్రణ చర్యల్లో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ కిరణ్ కుమార్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రమేష్ కుమార్ నేతృత్వంలో సిబ్బంది చురుకుగా పాల్గొన్నారు. అటవీ ప్రాంతంలో గాలివేగం ఎక్కువగా ఉండటంతో మంటలు వేగంగా వ్యాపించే అవకాశముండగా, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.ఈ సందర్భంగా అటవీ అధికారులు మాట్లాడుతూ రక్షిత అడవులు జాతీయ సంపద అని, వాటిని సంరక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. నిర్లక్ష్యంగా నిప్పు పెట్టడం లేదా పొగ త్రాగి మిగిలిన అవశేషాలను పడేయడం వంటి చర్యలు తీవ్రమైన అగ్ని ప్రమాదాలకు దారితీస్తాయని హెచ్చరించారు. అడవుల్లో మంటలు చెలరేగితే వన్యప్రాణులు, పక్షులు, విలువైన వృక్ష సంపద నష్టపోవడమే కాకుండా పర్యావరణ సమతౌల్యం దెబ్బతింటుందని



వివరించారు.సమీప గ్రామాల ప్రజలు అడవుల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ నిప్పు పెట్టరాదని, అనుమానాస్పదంగా ఎక్కడైనా మంటలు కనిపించిన వెంటనే అటవీ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.అటవీ శాఖ సిబ్బంది సమయోచిత చర్యలతో తుమ్మలచెరువు అటవీ ప్రాంతం పెద్ద ప్రమాదం నుంచి బయటపడింది.

## జిల్లా నూతన కలెక్టర్ అంకిత్‌కు మర్యాద పూర్వక సత్కారం

**అశ్వాపురం, మార్చి 2 (నినాదం):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన అంకిత్ను సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి అభినందించారు. ఈ సందర్భంగా తెలంగాణ రెవెన్యూ అసోసియేషన్ ఉపాధ్యక్షులు, అశ్వాపురం నాయబ్ తహసీల్దార్ రాజేశ్వరరావు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు.జిల్లా అభివృద్ధి, పరిపాలనా వ్యవస్థ బలోపేతానికి కలెక్టర్ సమర్థవంతమైన చర్యలు తీసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. రెవెన్యూ విభాగం అధికారులు మరియు సిబ్బంది తరఫున శుభాకాంక్షలు తెలియజేసిన రాజేశ్వరరావు, జిల్లాలో పారదర్శక పరిపాలనకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు.జిల్లా ప్రజల సంక్షేమం దృష్ట్యా సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ విధానాలను సమర్థవంతంగా అమలు చేయాలని ఈ



సందర్భంగా కోరారు. కొత్త కలెక్టర్ బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో జిల్లా అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని ఆశాభావం వ్యక్తమవుతోంది.

## కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన టీఎన్జీవోల నాయకులు

**కరీంనగర్, మర్చి 2(నినాదం):**
కరీంనగర్ జిల్లా ఉద్యోగుల సంయుక్త చర్యా సమితి చైర్మన్, తెలంగాణ ఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సంఘం నాయకులు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి, జిల్లా ఉద్యోగుల తరఫున హృదయపూర్వక అభినందనలు తెలిపారు. అలాగే సంఘం 2026 సంవత్సర డైరీని కలెక్టర్‌కు అందించారు.మార్చి 7న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మంకమ్మతోటలోని టీఎన్జీవోల సంఘ భవనంలో నిర్వహించనున్న మహిళా దినోత్సవ కార్యక్రమానికి కలెక్టర్‌ను సాదరంగా ఆహ్వానించారు. అదే రోజున మహిళా ఉద్యోగులకు ప్రత్యేక సెలవు ప్రకటించాలని కోరారు. ఉద్యోగుల సమస్యలపై కూడా చర్చించి, వాటి పరిష్కారానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ చిత్ర మిశ్రా కార్యక్రమానికి హాజరవుతానని హామీ ఇస్తూ, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి జిల్లా పరిపాలన ఎల్లప్పుడూ సహకరిస్తుందని తెలిపారు.



## పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

### -యూనియన్ జిల్లా అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు



**కల్వకుర్తి, మార్చి 2 (నినాదం) :** పంచాయతీ కార్మికులకు గత నాలుగు నెలలుగా వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పెండింగ్ లో ఉన్న కార్మికుల వేతనాలను వెంటనే చెల్లించాలని సోమవారం గ్రామపంచాయతీ కార్మికుల యూనియన్ జిల్లా అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కార్మికులు ఎంపీడీవో వెంకట్ రాములు కు వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్మికులకు గత 4 నెలలుగా పెండింగ్లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని, జీవో నెం 51 ని సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని కోరారు. కారోబార్ బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలన్నారు. పంచాయతీ సిబ్బందిని 2వ పియర్స్ లో గుర్తించాలని, కనీస వేతనం 26 వేలుగా నిర్ణయించి, ఆన్లైన్లో పేర్లు నమోదు కాని కార్మికుల పేర్లను నమోదు చేయాలని తెలిపారు. ప్రమాదం జరిగి మరణించిన సిబ్బంది కుటుంబానికి 20 లక్షల నష్టపరిహారం ప్రభుత్వం ఇవ్వాలని, అమలు పోస్ట్ ఆఫీస్ బీమా పథకం ద్వారా చెల్లించాలని అన్నారు. మరణించిన కార్మికుల కుటుంబ సభ్యులలో ఒకరికి ఉద్యోగం కల్పించి, ఇన్సూరెన్స్ 10 లక్షలు ఇవ్వాలని అన్నారు. 2011 జనాభా ప్రకారం కాకుండా ప్రస్తుత జనాభా కు అవసరమైన ప్రాతిపదికన కార్మికులను తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మహేష్, మండల కార్యదర్శి శంకర్, నాయకులు అర్జున్, పరశురాములు,వెంకటయ్య, సాయమ్మ, మంజుల, కృష్ణమ్మ పాల్గొన్నారు.

## స్మశాన వాటికకు మరమ్మతులు



**అశ్వాపురం, మార్చి 2 (నినాదం):**
అశ్వాపురం మండల పరిధిలోని మొండికుంట గ్రామపంచాయతీ అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోంది. గ్రామంలోని స్మశాన వాటికలో నెలకొన్న సమస్యలను గుర్తించిన గ్రామపంచాయతీ అధికారులు మరమ్మతు పనులు చేపట్టారు. గత రెండు సంవత్సరాలుగా ప్రత్యేక అధికారుల పాలనలో స్మశాన వాటికకు అవసరమైన మరమ్మతులు జరగకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యలను పరిగణనలోకి తీసుకుని, వారం రోజుల క్రితం నీటి పైప్‌లైన్ మరమ్మతులు పూర్తి చేశారు. తాజాగా స్మశాన వాటికలో మట్టిని తొలగించి ప్రదేశాన్ని చదును చేయించి శుభ్రపరిచారు. దీంతో అంత్యక్రియల సమయంలో గ్రామస్తులకు ఎదురయ్యే ఇబ్బందులు తగ్గనున్నాయి.ఈ పనులను సర్పంచ్ మర్రి సంధ్య, ఉపసర్పంచ్ చలమల్ల శివకుమార్, కార్యదర్శి సంధ్య ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. గ్రామ ప్రజలకు మౌలిక సదుపాయాలు మెరుగుపర్చడమే తమ లక్ష్యమని, గ్రామాభివృద్ధి కోసం మరిన్ని చర్యలు చేపడతామని వారు తెలిపారు.స్మశాన వాటికలో చేపట్టిన ఈ మరమ్మతులతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## భద్రాద్రి జిల్లా నూతన కలెక్టర్ అంకిత్ ను కలిసిన -దోసపాటి



**అశ్వాపురం, మార్చి 2 (నినాదం):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన అంకిత్ను సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. దోసపాటి రంగారావు చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు, శివ కామేశ్వరి గ్రూప్స్ డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వరరావు పూల బొకే అందజేసి శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందించారు. జిల్లా అభివృద్ధి, ప్రజాసేవ కార్యక్రమాల్లో కలెక్టర్ సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.జిల్లా ప్రజల సంక్షేమం కోసం పరిపాలన మరింత చురుకుగా సాగాలని ఆకాంక్షిస్తూ తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు.

